www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice
వార్తపత్రిక

సోమవారం
అక్టోబర్-19-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 289






# మందు కొంటే.. మటన్ ఫ్రీ!




దసరా ముసుగులో

## భారీ ఆఫర్..

పండుగ రోజు తరుణంలో కస్టమర్లను ఎగబడేలా చేయ డానికి మందు కొంటె మటన్ ఫ్రీ అంటూ ఏకంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేసి బహిరంగం గానే లిక్కర్ మాటు ముందు ప్రచారం చేసుకుంటున్నారు. ఈ విచిత్రమైన ఆఫర్ స్థానికంగా హాట్ టాపిక్ గా మారింది.

## ఇదెక్కడి ఆఫర్ భయ్యా..వైరల్ ఫ్లెక్సీ రచ్చ

- తోటి వ్యాపారులు లబోదిబో..ఎక్సైజ్ శాఖ నిద్రమత్తు
- హౌస్ ఆఫ్ స్పిరిట్ వైన్స్ ఆఫర్ పై నేటిజన్ల హాట్ చర్చ
- ఈ పద్ధతి కొనసాగితే ప్రతి వైన్స్ షాప్ మూసుకోవాల్సిందే..
- సరుకు మిగిలిపోయిందా? లేదా ఎక్స్పైరీ దాటిందా?
- వైరల్ ఆఫర్ పై సర్వత్ర అనుమానాలు
- బీరంగూడలో హౌస్ ఆఫ్ స్పిరిట్ దసరా ధమాకా

హౌస్ ఆఫ్ స్పిరిట్ వైన్స్ దసరా ధమాకా.. మందు బాబులకు పండగ

2

ఆఫర్ల జోరు.. సోషల్ మీడియా హోరు.. మద్యం విక్రయాలను పెంచుకునేందుకు వ్యాపారులు రకరకాల సరికొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. ఇందులో భాగంగానే మందు కొంటే మటన్ ఫ్రీ అంటూ ఏర్పాటుచేసిన ఒక ఫ్లెక్సీ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో జరుగుతున్నాయా అనుకుంటే పొరపాటే, సరిగ్గా రద్దీగా ఉండే బీరంగూడ ప్రధాన రహదారి నడిబొడ్డున ఉన్న హౌస్ ఆఫ్ స్పిరిట్ వైన్ షాప్ యాజమాన్యం ఈ వినూత్న ఆఫర్కు తెరలేపింది.

అమీన్పూర్, అక్టోబర్ 18 (సిరి న్యూస్ )





# ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?

## దౌల్తాబాద్-హత్నూర-సరిపురం రహదారిని బాగుచేయాలని రాస్తారోకో - ఎమ్మెల్యే, కలెక్టర్ వెంటనే స్పందించాలని ఎంఆర్పీఎస్ డిమాండ్

**హత్నూర, అక్టోబర్ 18 (సిరి న్యూస్):** పెద్దపెద్ద గుంతలతో ప్రమాదకరంగా మారిన దౌల్తాబాద్-హత్నూర-సిరిపురం ప్రధాన రహదారిని వెంటనే బాగుచేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం హత్నూరలో రాస్తారోకో నిర్వహించారు. డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం సమీపంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దేవులపల్లి మహేష్ మాదిగ, కొండగళ్ల దుర్గయ్య సమన్వయంతో ఎంఆర్పీఎస్, ప్రజాసంఘాల నాయకులు, గ్రామస్థులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ సంగారెడ్డి జిల్లా నాయకుడు మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ మాట్లాడుతూ.. ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతినడంతో వాహనదారులు, గ్రామాల ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి దుస్థితి కారణంగా జరుగుతున్న ప్రమాదాల్లో కొందరు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు గాయపడ్డారని ఆయన పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్నా ప్రభుత్వం, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రమాదాల నివారణకు వెంటనే గుంతలను పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. శాశ్వత పరిష్కారంగా నూతన రహదారిని మంజూరు చేసి, నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి రహదారి అభివృద్ధికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఆర్అండ్‌బీ అధికారులతో సమన్వయం చేసి యుద్ధప్రాతిపదికన రోడ్డు గుంతలను పూడ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రహదారి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో దేవులపల్లి మహేష్ మాదిగ, ఎంఆర్పీఎస్ నాయకులు నల్లొల్ల మొగులయ్య, కొండగళ్ల దుర్గయ్య, కొండగళ్ల శ్రీధర్, మహంకాళి, మహమ్మద్ ఆసిఫ్, ఎండీ ఈషా, నల్లొల్ల కుమార్, ప్రవీణ్ నాయకులు, హత్నూర గ్రామస్థులు పాల్గొన్నారు.

# మందు కొంటే.. మటన్ ఫ్రీ!




## ఇదెక్కడి ఆఫర్ భయ్యా..వైరల్ ప్లెక్సీ రచ్చ

### హౌస్ ఆఫ్ స్పిరిట్ వైన్స్ దసరా ధమాకా.. మందు బాబులకు పండగ

- తోటి వ్యాపారులు లబోదిబో..ఎక్సైజ్ శాఖ నిద్రమత్తు
- హౌస్ ఆఫ్ స్పిరిట్ వైన్స్ ఆఫర్ పై నేటిజన్ల హాట్ చర్చ
- ఈ పద్ధతి కొనసాగితే ప్రతి వైన్స్ షాప్ మూసుకోవాల్సిందే..
- సరుకు మిగిలిపోయిందా? లేదా ఎక్స్పైరీ దాటిందా?
- వైరల్ ఆఫర్ పై సర్వత్ర అనుమానాలు
- బీరంగూడలో హౌస్ ఆఫ్ స్పిరిట్ దసరా ధమాకా

ఆఫర్ల జోరు.. సోషల్ మీడియా హోరు.. మద్యం విక్రయాలను పెంచుకునేందుకు వ్యాపారులు రకరకాల సరికొత్త ఎత్తుగడులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే మందు కొంటే మటన్ ఫ్రీ అంటూ ఏర్పాటుచేసిన ఒక ఫ్లెక్సీ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో జరుగుతున్నాయా అనుకుంటే పొరపాటే, సరిగ్గా రద్దీగా ఉండే బీరంగూడ ప్రధాన రహదారి నడిబొడ్డున ఉన్న హౌస్ ఆఫ్ స్పిరిట్ వైన్ షాప్ యాజమాన్యం ఈ వినూత్న ఆఫర్కు తెరలేపింది.

అమీన్పూర్, అక్టోబర్ 18 (సిరి న్యూస్ )




### ఆఫర్ వెనుక అసలు కథ ఏంటి?

కిష్టారెడ్డిపేట్ టు బీరంగూడ ప్రధాన రహదారిపై వెలిసిన మందు కొంటే మటన్ ఫ్రీ ప్లెక్సీ పై ఇప్పుడు కొత్త అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది కేవలం సేల్స్ పెంచుకోవడానికి ఇచ్చిన ఆఫరా? లేక కాలం చెల్లిన మందు స్టాకును వదిలించుకునే కుట్రనా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సాధారణంగా మద్యం షాపుల్లో కలెక్షన్ తగ్గిన లేదా డేట్ దగ్గర పడుతున్న స్టాకు భారీగా మిగిలిపోయిన ఇలాంటి అడ్డదారి ప్రచారాలు చేస్తారనే టాక్ నడుస్తోంది. ఎక్స్పైరీ దాటిన లేదా డేట్ ముగియడానికి సిద్ధంగా ఉన్న మందును త్వరగా ఖాళీ చేసేందుకు ఈ మటన్ ఫ్రీ ఎర వేశారా అని అనుమానాలు బలపడుతున్నాయి.

### తోటి వ్యాపారుల్లో గందరగోళం

ఒకే ప్రాంతంలో ఇలాంటి అనారోగ్యకరమైన హద్దు మీరిన ఆఫర్లు ప్రకటిస్తుండటంతో చుట్టుపక్కల ఉన్న మిగతా వైన్ షాపుల వ్యాపారులు తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందని వ్యాపారంలో సమతుల్యత దెబ్బతింటోందనీ ఆందోళన చెందుతున్నారు.




### ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం..

ఈ ఆఫర్ కారణంగా రోడ్లపైనే వాహనాలు నిలపడం, మందుబాబులు గుమ్మి కూడటంతో ప్రధాన రహదారిపై నిత్యం తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని స్థానికులు వాపోతున్నారు. సిండికేట్ ఒత్తిళ్లు, నిబంధనలకు తూట్లు ఎక్సైజ్ నిబంధనల ప్రకారం ఇలాంటి ప్రమోషన్లు చేయకూడదు, కానీ కొందరు నిబంధనలను బేకతార్ చేస్తూ ఇలాంటి దందా లకు పాల్పడుతుండడంతో నిబంధనలు పాటించే మిగతా వ్యాపారులు నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు.

### ఎక్సైజ్ శాఖ నిద్రమత్తు..

నిబంధనలు గాలికి వదిలేసి ఇలాంటి ప్రమోషన్లు జరుగుతున్న సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అసలు ఎక్సైజ్ శాఖ ఏం చేస్తోంది? అంటూ ప్రజలు, ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి.

### మందు బాబుల పండగ..

ఈ వినూత్నమైన, ఆశ్చర్యకరమైన ఆఫర్ చూసి నేటిజెన్లు ముఖ్యంగా మందుబాబులు ఆశ్చర్యపోతున్నారు. ఈ ప్లెక్సీ కి సంబంధించిన ఫోటోలు వాట్సప్ ఫేస్బుక్ మరియు ఇంస్టాగ్రామ్ లో తెగ సర్కిల్ అవుతున్నాయి.

### దసరా ముసుగులో భారీ ఆఫర్..

పండుగ రోజు తరుణంలో కస్టమర్లను ఎగబడేలా చేయడానికి మందు కొంటె మటన్ ఫ్రీ అంటూ ఏకంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేసి బహిరంగంగానే లిక్కర్ మాటు ముందు ప్రచారం చేసుకుంటున్నారు. ఈ విచిత్రమైన ఆఫర్ స్థానికంగా హాట్ టాపిక్ గా మారింది.